క్లుప్తంగా

50 శాతం పింఛన్ల పంపిణీ

పామర్రు: మండల పరిధిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం ప్రారంభించారు. లబ్ధిదారులు అందరికీ ఠంఛనుగా పెన్షన్లు అందిస్తున్నారు. మండలంలోని 25 గ్రామాల్లో మొత్తం 8,125 వరకు పలు రకాల పెన్షన్లు ఉన్నాయి. మండల పరిధిలో మొదటి రోజుకే సుమారు 50 శాతం వరకు పెన్షన్ పంపిణీ పూర్తయిందని అధికారులు చెప్పారు.

పేకాట శిబిరంపై దాడి

తోట్లవల్లూరు: పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి పలువురు జూదరులను అదుపులోకి తీసుకున్న ఘటన మండలంలోని పెనమకూరులో బుధవారం జరిగింది. గ్రామంలోని గంగానమ్మ గుడి సమీపంలో ఉన్న పొలాల్లో జూదం ఆడుతున్న ఎనిమిది మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.2530 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ పి.విశ్వనాథ్ తెలిపారు. పేకాట, కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాల సమాచారం 94406 27050 నంబరులో తెలపాలని ఎస్ఐ విశ్వనాథ్ కోరారు.

అశ్వ వాహనంపై ఊరేగిన బాబా

కైకలూరు: షిరిడి సాయిబాబా ధ్యాన మందిర సేవా ట్రస్టు ఆధ్వర్యంలో బాబా దశావతార 30వ వార్షిక దసరా మహోత్సవాలు అత్యంత వైభవంగా ఇటీవల ముగిశాయి. బాబా అశ్వబొమ్మలు కలిగిన వాహనంపై బుధవారం పుర వీధుల్లో ఊరేగారు. ప్రజలు బాబాను సందర్శించుకుని ప్రసాదాలు అందుకున్నారు. మందిర సేవా ట్రస్టు అధ్యక్షుడు కొణిజేటి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు హరిమోహన్, సెక్రటరీ శీతాల శోభన్‌బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వరదా వసంతకుమార్, ట్రెజరర్ గాదిరాజు విశ్వనాథరాజు, డైరెక్టర్లు నేరెళ్ళ చిన్ని కృష్ణ, మల్లికార్జునరావు, బసవయ్య, సుబ్బారావు, రామకృష్ణ, రాజారావు, రామకృష్ణ ప్రసాద్, సునీల్, సత్యనారాయణ, సువర్చలదేవీ, మల్లేశ్వరీ, సేవకుడు నిమ్మగడ్డ నాగేంద్రబాబు పాల్గొన్నారు.

పరీక్షల నిర్వహణపై అవగాహన

కలిదిండి: విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలను గుర్తించడంతో పాటు బోధనా అభ్యాసనాల్లో లోపాలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టడానికి విద్యా సాఫల్య సర్వే ఫలితాలు ఉపయోగపడుతాయని ఎంఈఓ పి.ప్రభాకరావు తెలిపారు. స్థానిక సుగుణ డిగ్రీ కళాశాలలో బుధవారం పరీక్షల నిర్వహణకు ఎంపికైన 28 పాఠశాలల హెచ్‌ఎంలకు, డిగ్రీ విద్యార్థులకు పరీక్ష నిర్వహణపై అవగాహన సదస్సునిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ ఈనెల 3న జరిగే పరీక్షకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని సూచించారు. 28 పాఠశాలల హెచ్‌ఎంలు, డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణంపై నోటీసులు

ముదినేపల్లి రూరల్: స్థానిక వడాలి రోడ్డులో డ్రెయిన్‌పై చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని డ్రెయినేజీ, రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. అనుమతులు లేకుండా ఓ వ్యక్తి డ్రెయిన్‌ను పూడ్చి వేసి మురుగునీరు పారుదల కాకుండా కాంక్రీట్ వేసి నిర్మాణం చేపట్టాడు. దీనిపై స్థానికులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడంతో తహసీల్దార్ కె.శ్రీనివాస్, డ్రెయినేజీ ఏఈ ఇందిరా ప్రియదర్శిని, పంచాయతీ కార్యదర్శి వై.శ్యాంసుందర్ బుధవారం నిర్మాణాన్ని అడ్డుకుని, దీనిని పూర్తిగా తొలగించాలని ఆక్రమణదారుడికి సూచించి నోటీసులు జారీ చేశారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



మండవల్లి: రాష్ట్ర స్థాయి అండర్-17 కబడ్డీ పోటీలకు లింగాల విద్యార్థిని సీహెచ్ గాయత్రీ ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులుబి.వేణుబాబు బుధవారం చెప్పారు. సోమవారం గుడివాడ ఎస్పీఎస్ స్కూల్‌లో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. సర్పంచ్ బోయిడి సురేష్, ఎస్ఎంసీ చైర్మన్ లక్ష్మణరావు వీరిని అభినందించారు.

మాజీ సైనికుల సొసైటీ అధ్యక్షుడిగా సుధాకర్

కైకలూరు: మాజీ సైనికుల సొసైటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) సూచించారు. కలిదిండి ఎక్స్ మిలటరీ కాలనీ, సొసైటీ అధ్యక్షుడిగా ఎన్నికైన అందుగుల సుధాకర్ బుధవారం ఎమ్మెల్యేను ఆయన నివాసం వద్ద కలిశారు. సొసైటీ అభివృద్ధికి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ఏలూరు జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షుడు షేక్ ఛాన్ బాషా, నాయకులు డాక్టర్ జాన్ విక్టర్, కందుల వెంకటేశ్వరరావు, ఎం.అబ్రహం పాల్గొన్నారు.

ఫ్రీజర్ బాక్సుల వితరణ

గుడివాడ టౌన్: స్థానిక మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సమాజ సేవలో భాగంగా రెండు ఫ్రీజర్ బాక్సులు అందుబాటులో ఉంచినట్టు సంస్థ గుడివాడ శాఖ అధ్యక్షురాలు దండమూడి జయలక్ష్మి తెలిపారు. బుధవారం ఆమె సంస్థ సభ్యులు వితరణగా ఇచ్చిన బాక్స్‌లను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ భూషణగుళ్ల గ్రామానికి చెందిన సూరపనేని రామకోటేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు రాజేంద్రప్రసాద్, బొమ్ములూరుకు చెందిన లింగం బుచ్చయ్య-బుచ్చిమాంబల జ్ఞాపకార్థం కుమారులు నాగభూషణం, జానకీ రామ్‌ప్రసాద్‌లు ఈ ఫ్రీజర్ బాక్స్‌లు అందజేశారన్నారు. వీటిని ఉచితంగా అందజేస్తామని తెలిపారు. కృష్ణాజిల్లా అధ్యక్షుడు పీవీ శేషగిరిరావు, గుత్తా రమేష్, యు మారుతీ ప్రసాద్, పి వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సాక్షి మ్యాథ్స్‌బీ



గౌతమ్ స్కూల్లో పరీక్షలు రాస్తున్న విద్యార్థులు



విద్యాలయ స్కూల్లో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

- గుడివాడలో పరీక్షల నిర్వహణ
- నాలుగు దశల్లో పరీక్షలు
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

గుడివాడ టౌన్ : సాక్షి మీడియా ఆధ్వర్యంలో పట్టణంలోని కేకేఆర్ గౌతమ్ స్కూల్, విద్యాలయ ఇంగ్లిష్ మీడియం స్కూళ్లలో బుధవారం మ్యాథ్స్‌బీ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది.

దశలవారీగా పరీక్షలు..

తరగతుల వారీగా నాలుగు విభాగాల్లో మ్యాథ్స్‌బీ పరీక్షలు కోలాహలంగా జరిగాయి. మూడు దశల్లో జరిగే మ్యాథ్స్‌బీ పరీక్షలకు మొదటి దశ పరీక్షకు విద్యాలయ పాఠశాల నుంచి మ్యాథ్స్ బీకి 108 మంది, గౌతమ్ పాఠశాల గుడివాడ శాఖ నుంచి మ్యాథ్స్‌బీకి 366 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న అన్ని గౌతమ్ పాఠశాలల విభాగాల నుంచి మ్యాథ్స్‌బీ పరీక్షల్లో 1820 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

9 సంవత్సరాలుగా..

గత 9 సంవత్సరాలుగా మ్యాథ్స్‌బీ పోటీలు జరుగుతున్నాయని పాఠశాలల ప్రిన్సిపాల్స్ తెలిపారు. ప్రతి పోటీలోనూ తమ విద్యార్థులు పాల్గొని విజయాలు సాధిస్తున్నారని పాఠశాల అధిపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ డైరెక్టర్ బొప్పన శాంతి, కేకేఆర్ గౌతమ్ స్కూల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కో-ఆర్డినేటర్ పి.అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సబ్జెక్ట్‌పై పట్టు వస్తుంది..



ఈ పరీక్షల వల్ల లెక్కల సబ్జెక్ట్‌పై ఆసక్తి ఇంకా పెరుగుతుంది. సులువుగా లెక్కలు అర్థం చేసుకోవడం ఎలాగో ఈ పరీక్షల ద్వారా తెలుసుకోగలుగుతున్నాం. మా సామర్థ్యాన్ని కూడా పరీక్షించుకోడానికి ఈ పరీక్షలు మార్గంగా కనిపిస్తుంది.

–కె.తపస్వి, కేకేఆర్ గౌతమ్ స్కూల్

మెలకువలు నేర్చుకున్నాం..



మ్యాథ్స్‌బీ పోటీ పరీక్షలు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూస్తుంటా. వీటి కోసం ప్రత్యేకంగా సిద్ధపడుతుంటాము కూడా. ఈ పోటీలో విజయం సాధించి తర్వాత స్థాయికి చేరుకుంటానని నమ్మకం ఉంది. లెక్కలపై మంచి పట్టు సాధించగలను.

–ఎ.హారిక, విద్యాలయ స్కూల్

తల్లిదండ్రులు ఇష్టపడుతున్నారు..



మ్యాథ్స్‌బీ పోటీ పరీక్షల పట్ల తమ విద్యార్థుల తల్లిదండ్రులు ఆసక్తి చూపిస్తున్నారు. రెండు, మూడు నెలల నుంచే ఈ సారి మ్యాథ్స్‌బీ పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారని అడుగుతున్నారు. విద్యార్థులు సైతం ఈ పోటీల పట్ల శ్రద్ధ చూపుతున్నారు.

–బొప్పన విజయభాస్కర్, డైరెక్టర్, విద్యాలయ స్కూల్

అన్ని వర్గాల సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

- పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్
- మొవ్వపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం



మొవ్వపాలెంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

మొవ్వపాలెం(మొవ్వ): గడిచిన నాలుగున్నర సంవత్సరాల్లో రాష్ట్ర రాజకీయాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అన్ని వర్గాలకు అధిక ప్రాధాన్యమిస్తూ బలహీన వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేసిన ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని వేములమడ సచివాలయ పరిధిలోని మొవ్వపాలెం గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, వలంటీర్లు, నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ముందుగా గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కైలే అనిల్ మాట్లాడుతూ కోట్లాది మంది అర్హులైన లబ్ధిదారులకు నేరుగా బ్యాంకు ఖాతాలకు సంక్షేమ ఫలాలను అందించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రతి పక్షాలు మాత్రం నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ, మండల సచివాలయ కనీ్వనర్ సమ్మెట ఆంజనేయులు, పార్టీ మండల అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జి.సుధాప్రవీణ్, సర్పంచ్‌లు వేములమడ సీతారామయ్య, నాగనబోయిన సునీల్, తాతా స్వప్న, పీఏసీఎస్ అధ్యక్షుడు సీహెచ్ బ్రహ్మయ్య, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మురారి శ్రీనివాసరావు(బాబు), నాయకులు మురారి శ్రీనివాసరావు, డొక్కు కృష్ణ, పంచాయతీ పాలక మండలి సభ్యులు, పలు శాఖల అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక



టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పామర్రు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేక మంది టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారని పామర్రు శాసన సభ్యులు కైలే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం చెన్నువానిపురానికి చెందిన టీడీపీ మాజీ వార్డు మెంబర్ సలగాల స్వప్న, సలగాల సురేష్‌లు ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కుళ్లు కుంత్రాల రాజకీయాల టీడీపీలో ఇమడలేక పార్టీని వీడుతున్నారన్నారు. వైఎస్ జగన్ చేస్తున్న సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు లబ్ధి చేకూరుతోంది. పార్టీ కండువాలు కప్పి దంపతులను ఆహ్వానించారు. వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, మండల ఆర్బీకే అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు బొమ్మారెడ్డి అప్పిరెడ్డి, వల్లభనేని బుల్లిబాబు, అంజి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



విజేతలను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ పూర్ణచంద్రారెడ్డి

పామర్రు: రాష్ట్ర స్థాయిలో శ్రీ సత్యసాయిసేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఏఎస్‌ఎం హైస్కూల్‌విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారని ప్రిన్సిపాల్ ఏ. పూర్ణచంద్రారెడ్డి తెలిపారు. స్థానిక హైస్కూల్‌లో విజేతలైన విద్యార్థులను బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబరు 5న జరిగిన వ్యాస రచన పోటీల ఫలితాలు అక్టోబరు 31న విడుదల చేశారు. ఈ పోటీల్లో హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థి జి.దినీషప్రియ ప్రథమ స్థానం సాధించగా, పదవ తరగతి విద్యార్థి నాగ హిమజ ద్వితీయస్థానం, రుమానా ఖానం తృతీయ స్థానాలను సాధించి ప్రశంసా పత్రాలను బహుమతులను అందుకున్నారని అన్నారు. విజేతలైన విద్యార్థులను వీరికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. సంస్థ నిర్వాహకులు కోటినాగ మహేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభ్యున్నతికి కృషి



మాట్లాడుతున్న లయన్స్ జిల్లా 316డి పూర్వ గవర్నర్ వైపీసీ ప్రసాద్

పామర్రు: అన్ని రంగాల్లో మహిళాభ్యున్నతికి కృషి చేస్తున్నామని లయన్స్ జిల్లా 316డి పూర్వ గవర్నర్ వైపీసీ ప్రసాద్ వెల్లడించారు. స్థానిక పామర్రు లయన్స్ క్లబ్ సేవా భవన్‌లో 45 రోజులపాటు ఉచిత కుట్టు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. శిక్షణ పొందుతున్న మహిళలకు బుధవారం 'మహిళా సాధికారత-కుటుంబ ఆర్థికాభివృద్ధి' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి విద్యలు మహిళల జీవితానికి భరోసా కల్పిస్తాయన్నారు. ప్రతిమహిళా కుటుంబ ఆరోగ్యానికి, పిల్లల విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. పేద మహిళలకు క్లబ్ తరఫున త్వరలోఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ లయన్స్ రీజియన్ చైర్మన్ కె.చంద్రశేఖర్‌రావు, పామర్రు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పీఎంఎస్ ప్రసాద్, క్లబ్ డైరెక్టర్ తోట రమేష్, కోశాధికారి ఎస్.వీర వెంకయ్య, కుట్టు శిక్షణ కేంద్ర బోధకులు జ్యోతి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నేడు నీటి సరఫరా నిలిపివేత

గుడివాడ టౌన్: స్థానిక 3వ వార్డు శాంతి నగర్‌లోని 1400 కేఎల్ సామర్థ్యం గల రిజర్వాయర్ అవుట్‌లెట్ డూమ్ మరమ్మతుల కారణంగా గురువారం పట్టణంలోని 2, 3, 4, 5, 6, 7, 9, 35 వార్డుల పరిధిలోని రాజేంద్రనగర్, శాంతి నగర్, ముగ్గు బజార్, ఎన్టీఆర్ కాలనీ, పెద్దవీధి, జీవీఆర్ స్ట్రీట్ ప్రజలకు నీటి సఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

సంచార జాతుల అభివృద్ధి కమిటీ ఎన్నిక

కైకలూరు: అఖిల భారత సంచార జాతుల అభివృద్ధి మండల కమిటీ ఎన్నిక కై కలూరు వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో బుధవారం జరిగింది. ఏలూరు జిల్లా సంఘ అధ్యక్షుడు బలే చిరంజీవి నియామకాలు చేపట్టారు. మండల అధ్యక్షుడిగా కొత్తపల్లి విజయకుమార్ (నాయీబ్రహ్మణ), ఉపాధ్యక్షుడుగా తుపాకుల సుబ్బారావు (విశ్వబ్రాహ్మణ), ప్రధాన కార్యదర్శిగా పట్నాల కొండాప్రసాద్ (విశ్వబ్రాహ్మణ), కార్యదర్శిగా మోరు ఏడుకొండలు (వడ్డీలు), సంయుక్త కార్యదర్శిగా కంచెర్ల నాగప్రసాద్ (రజక), కార్యనిర్వహణ కార్యదర్శిగా గుమ్మా వీరప్రసాద్ (పాముల), అధికార ప్రతినిధిగా ఓరుగంటి పెద్దిరాజు, (చాలివాహన), కోశాధికారిగా బొడ్డుపెద్దిరాజు (మత్యకార), సోషల్ మీడియా కార్యదర్శిగా రవివర్మ (గౌడ) ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు తుపాకుల సోమాచారి, నాయకులు హాజరయ్యారు.

మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ

పమిడిముక్కల: ఈ నెల 11న హైదరాబాద్‌లో జరిగే మాదిగలవిశ్వరూపమహాసభను జయప్రదం చేయా లని ఎంఈఎఫ్ ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షుడు బొకినాల కృష్ణ కోరారు. వీరంకిలాకు ఇరిగేషన్ బంగ్లా ఆవరణలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఎంఈఎఫ్ నేతలు చాట్రగడ్డ గువేరా, మోటుపల్లి ఫికోల్, పాతూరి రవితేజ, కొండవీటి లెనిన్ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయండి

గుడివాడ టౌన్: ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యం లోపే మల్లాయిపాలెం లే అవుట్‌లోని జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని హౌసింగ్ డీఈ రామోజీ నాయక్ కోరారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో లే అవుట్ ప్రత్యేక అధికారి టీవీ రంగారావు, మెప్మా సీఎంఎం, ఆర్‌పీలు, సీఓలు, సచివాలయ సెక్రటరీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణంలో గుడి వాడ జిల్లా లోనే అగ్రగామిగా ఉందన్నారు. వెనుకబడిన కొన్ని ఇళ్లను పూర్తి చేసేలా లబ్ధిదారుని ప్రోత్సహించాలన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

కైకలూరు: స్వాతంత్ర్య సమరయోధుడు, వైద్యుడుగా పేరుగడించిన వేంపాటి సత్యనారాయణ మూర్తి శత జయంతి సందర్భంగా కుటుంబ సభ్యులు కైకలూరు యానాదుల కాలనీలో 40 మందికి భోజనం, దుస్తులు, ప్లేట్లను బుధవారం పంపిణీ చేశారు. కైకలూరు పరిసర ప్రాంత ప్రజలకు ఆయన అనేక వైద్య సేవలను అందించారు. వేంపాటి గోవింద చంద్రశేఖర్, విష్ణురావు, భానుకిరణ్, నాయకులు కట్టా వీర రాఘవులు, షేక్ బాషా, సమయం ఏసుబాబు, కాల్దరి సూర్యనారాయణ, బుడాసాహెబ్ ట్రస్ట్ ట్రస్టీ అధ్యక్షులు ఎండీ బాబు, బందాసత్యనారాయణ ప్రసాద్, శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీగణపతి హోమం

గుడివాడ టౌన్: స్థానిక విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం లక్ష్మీగణపతి హోమం ఘనంగా నిర్వహించారు. మొత్తం 72 మంది దంపతులు పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ వీడీడీ ప్రసాద్, ఆలయ పాలకవర్గ చైర్మన్ గంటా చంద్రశేఖర్, సభ్యులు తాతా రజినీకుమారి, బంటుమిల్లి సూర్యనారాయణ, లక్ష్మీ నీలవేణి పాల్గొన్నారు.

ప్రజారక్షణ భేరి జయప్రదం చేయాలి

గుడివాడ టౌన్: స్థానిక సీపీఎం కార్యాలయంలో బ్రోచర్లను ప్రజా రక్షణ భేరి పోస్టర్లను సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్‌సీపీ రెడ్డి విడుదల చేశారు. రైతు కూలీ సంఘం నాయకులు ఎన్ మురళీకృష్ణరెడ్డి, ఐద్వా కార్యదర్శి పి.రజిని, సమీర్, కేవీపీఎస్ నాయకులు యేషయ్య, వసంత రావు, మహేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టర్‌కు సత్కారం

గుడివాడ టౌన్: స్థానిక ఎన్టీఆర్ స్టేడియం వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుడు బండారు విష్ణువర్ధన్‌ను బుధవారం కమిటీ సభ్యులు సత్కరించారు. గోవాలో జరిగిన 37వ జాతీయ క్రీడల్లో తమ క్రీడాకారుడు విష్ణువర్ధన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 105 కిలోల విభాగంలో 320 కిలోల బరువును ఎత్తి వెండి పతకం సాధించారని స్టేడియం పాలక వర్గ ఉపాధ్యక్షుడు పాలేటి శివ సుబ్రహ్మణ్యేశ్వరరావు (చంటి), సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్ తెలిపారు. విష్ణువర్ధన్‌ను, తర్ఫీదు ఇచ్చిన కోచ్‌లు మారెళ్ల వెంకటేశ్వరరావు, జంపా ఉషాకుమారిలను కమిటీ సభ్యులు అభినందించారు.

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం



కైకలూరులో పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్



గుడివాడలో అమరజీవి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ నాగమణివిక్టర్



గుడివాడలో నివాళులర్పిస్తున్న క్లబ్ సభ్యులు

కైకలూరు: ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణత్యాగాన్ని తెలుగు ప్రజలు ఎప్పటికీ మరువరని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) చెప్పారు. గాంధీబొమ్మ సెంటర్‌లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి బుధవారం ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళి అర్పించారు. విద్యార్థులు ఆయన జీవిత చరిత్రను తెలుసుకోవాలని సూచించారు. ఎంపీపీ అడవి కృష్ణ, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, ఏఎంసీ ఉపాధ్యక్షులు జంపన కొండ రాజు, పల్లివాడ పీఏసీఎస్ అధ్యక్షులు గంగుల అశోక్, నాయకులు బుసనబోయిన శ్రీను, పిచ్చికల రాము, బుర్ల సత్యనారాయణ, గిరి సత్యనారాయణ, కూరాడ దుర్గా నాగేంద్ర, రఘు, బాలకృష్ణ, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద శ్రీరాములు విగ్రహానికి సర్పంచి దానం మేరీ నవరత్నకుమారి నివాళి అర్పించారు. వెలంపేట హెచ్‌ఎం డి.ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శివన్నారాయణ, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్లు ఎం.రవికుమార్, పీవీ శ్యామలరావు, ఏఎన్ఎం లక్ష్మీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గుడివాడరూరల్: అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ మట్టా నాగమణివిక్టర్ పేర్కొన్నారు. స్థానిక మార్కెట్ యార్డ్‌లో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఆవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, మార్కెట్‌యార్డ్ ఉన్నతశ్రేణి కార్యదర్శి భాస్కరరావు, యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వాసవీ చౌక్ లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆంధ్రజాతికి పొట్టి శ్రీరాములు ఒక ఆదర్శ పురుషుడని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అర్జా ప్రసాదు, కార్యదర్శి వంగపండు బ్రహ్మాజీ, కోశాధికారి చింతా రామకృష్ణ, సభ్యులు శివరామకృష్ణ, ఎల్ఈ వెంకటేశ్వరరావు, కె.సీతయ్య, బొగ్గారపు తిరుపతయ్య, లింగం చిట్టిబాబు, బొప్పన కుటుంబరావు, దుద్దు చిన్నా తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లి రూరల్: రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించారు. శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు. ఎంపీడీవో పీ మల్లీశ్వరీ, సిబ్బంది రమణరావు, సుబ్బారావు, డి.సతీష్, పేర్ని పృధ్వీ, పంచాయతీల కార్యదర్శులు, వెలుగు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పమిడిముక్కల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా పొట్టిశ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు. అమరజీవి త్యాగనిరతిని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విఠల్‌పాల్, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, ఎంపీటీసీ గుర్విందపల్లి వంశీ, కో ఆప్షన్ సభ్యుడు మీర్జా దియానత్ అలీ, ఏవో రాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మండవల్లి సచివాలయంలో...

మండవల్లి: మండవల్లి గ్రామ సచివాలయంలో సర్పంచ్ మెండా ఝాన్సీ ఆధ్వర్యంలో బుధవారం ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్పంచ్ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర అవతరణకు తన జీవితాన్ని పణంగా పెట్టిన త్యాగధనుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. వైఎస్సార్ సీపీ నాయకుడు మెండా సురేష్, కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



ముదినేపల్లి రూరల్: రాష్ట్రాన్ని అవినీతిరహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చడమే ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయమని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, ఎంపీడీవో పీ.మల్లీశ్వరి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అవినీతిరహిత ఆంధ్రప్రదేశ్-జగనన్న ప్రభుత్వ ఆశయం వాల్ పోస్టర్లను ఎంపీపీ, ఎంపీడీవో బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెయ్యేరు వైస్ సర్పంచ్ దివి సతీష్, తాడంకి రాజేష్, పేతు రాజా పాల్గొన్నారు.

సాగు నీటికి ఇబ్బంది లేకుండా చర్యలు

పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పామర్రు: కాల్వ చివరి భూముల వరకు సాగు నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పామర్రు శాసన సభ్యులు కైలే అనిల్‌కుమార్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. పామర్రులోని బల్లిపర్రు లాకు ప్రాంతాన్ని, వరి పొలాలను బుధవారం ఎమ్మెల్యే పరిశీలించారు. అక్కడ రైతులతో మాట్లాడారు. బల్లిపర్రు లాకుల వద్ద ఉన్న నీటి నిల్వలు దిగువకు పంపించే సాగు నీటి వివరాలను ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వరి పంటకు సకాలంలో సాగుకు నీరు అందించేలా అధికారులు కృషి చేయాలని అన్నారు. ప్రతి ఏడాది వరిసాగుకు ప్రభుత్వం జూన్ నెలలోనే సాగుకు నీరు అందించిందన్నారు. చివరి ప్రాంతాలలోని సాగుకు నీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. ఇరిగేషన్ ఎస్ఈ ప్రసాద్, డీఈ సూర్యభరత్, పార్టీ నాయకులు ఆరేపల్లి శ్రీనివాసరావు, బొమ్మారెడ్డి అప్పిరెడ్డి, మర్రెడ్డి అంజిరెడ్డి, బి.వంశీధర్‌రెడ్డి, బి. కృష్ణారెడ్డి, ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, తాడిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

2006లో ఇచ్చిన స్థలాల్లో ఇళ్లు నిర్మించాలి

మండవల్లి: సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఇళ్ల స్థలాల లబ్ధిదారులు బుధవారం ధర్నా నిర్వహించారు. 2006లో ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలు పూడిక చేసి ఇళ్లు నిర్మించి పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ మండవల్లిలో తరుగుమూల లేఅవుట్‌లో 2006 సంవత్సరంలో 131 మంది పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి పట్టాలు ఇచ్చారన్నారు. వీరిలో 110 మంది లబ్ధిదారుల నుంచి ఇళ్లు నిర్మించి ఇస్తామని పట్టాలు తీసుకుని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. బి.రాముడు, జి.బాపన్నాచారి, ఆర్.రూతమ్మ, వై.నాగలక్ష్మి, జి.సుజాత, పి.రోజాపుష్ప పాల్గొన్నారు.

ఎడ్యుకేషన్ సర్వే విజయవంతం చేయాలి

గుడివాడరూరల్: గుడివాడ మున్సిపాల్టీ, రూరల్ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఈనెల 3వ తేదీన నిర్వహించనున్న స్టేట్ ఎడ్యుకేషన్ సర్వేను విజయవంతం చేయాలని మండల విద్యాశాఖ అధికారులు-1, 2 వి.విజయ్, బి.బాలాజీలు కోరారు. బుధవారం మాట్లాడుతూ ఈ సర్వేకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు, ఓఎంఆర్‌లు మండల రిసోర్స్‌సెంటర్లకు వచ్చాయన్నారు. వీటిని ఈనెల 3వ తేదీన ఎంపిక చేసిన పాఠశాలలకు పంపుతామన్నారు. మండల పరిధిలో 43 పాఠశాలలో 3,6,9 తరగతుల్లో ఈ సర్వే జరుగుతుందని తెలిపారు. రీసోర్స్‌పర్సన్లు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.